

# ఆటలతోనే ఫిట్‌నెస్

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**ముషీరాబాద్, వెలుగు:** యువత చదువుతో పాటు ఆటలపై ఆసక్తి పెంచుకోవాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. క్రీడల్లో రాణిస్తే ఫిట్‌నెస్ సాధించడమే కాకుండా ఎన్నో అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. క్రీడాకారుల నైపుణ్యాన్ని మరింత వెలుగులోకి తీసుకురావడానికి కిషన్ రెడ్డి సారథ్యంలో తీసుకొచ్చిన 'ఖేలో తెలంగాణ.. జీతో తెలంగాణ'లో భాగంగా గగన్ మహల్ ప్లే గ్రౌండ్‌లో జరుగుతున్న పోటీలను శనివారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు ఆటలపై దృష్టి పెట్టేలా తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రచన శ్రీ, సుప్రియ, రవిచారి, బీజేవైఎం నగర అధ్యక్షుడు మద్దూరి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలు పర్యవేక్షించిన కేంద్రమంత్రి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కిషన్‌రెడ్డి

అమీర్‌పేట, న్యూస్‌టుడే: ఖేలో తెలంగాణ, జీతో తెలంగాణ సికింద్రాబాద్ క్రీడోత్సవాల్లో భాగంగా సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన క్రీడా పోటీలను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శనివారం పరిశీలించారు. సికింద్రాబాద్‌లోని జింఖానా మైదానంలో సనత్‌నగర్ నియోజకవర్గానికి సంబంధించిన క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పరుగు పందేల పోటీలను కిషన్‌రెడ్డి పర్యవేక్షించారు. భాజపా జిల్లా అధ్యక్షులు శ్యామ్‌సుందర్, కార్యదర్శి రవీందర్, కార్పొరేటర్లు సరళ, దీపిక, చీర సుచిత్ర ఉన్నారు. ఆదివారం సెమీఫైనల్స్, మార్చి 4న ఫైనల్స్ ఉంటాయని శ్యాంసుందర్ తెలిపారు.

# క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీయాలి

కవాడిగూడ: క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికే ఖేలో సికింద్రాబాద్, జీతో సికింద్రాబాద్ కార్యక్రమం పేరిట క్రీడలను నిర్వహించడం జరుగుతుందని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం కవాడిగూడ డివిజన్ దోమలగూడలోని గగన్‌మహల్ వ్యాయామ కళాశాలలో బీజేవైఎం నగర అధ్యక్షుడు శివాజీ, బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎం.రమేష్ రామ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజుల ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌ను టాస్‌వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని క్రీడల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. క్రీడల వల్ల శారీరక ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్నిస్తాయన్నారు. కవాడిగూడ, గాంధీనగర్, ముషీరాబాద్



క్రికెట్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

డివిజన్ల కార్పొరేటర్లు రచనశ్రీ, ఎ.పావనివినయ్ కుమార్, సుప్రియనవీన్‌గౌడ్, రవిచారి, దిశ కమిటీ మాజీ సభ్యులు వెంకటేష్, వినయ్‌కుమార్, నవీన్‌గౌడ్, సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, అనిల్‌కుమార్, అరుణ్‌కుమార్, శక్తిసింగ్, గౌరీశంకర్, రాజ్ కుమార్, కిరణ్‌యాదవ్, గోపి, చంద్రశేఖర్, శ్రీనివాస్, సదాన్షు తదితరులు పాల్గొన్నారు.